# CapBuild

*Capacity Buliding through Excellence in Education & Holistic Learning*







## S H K V P B T



## SCHOOL










**S.H.K.V.P.B.T.SCHOOL**

**e- magazine no 1-3, June 22**



# ఓం శ్రీ గురుభ్యోనమః



"Why Fear? I am Here" అనేది శ్రీ బాబూజీ మహరాజ్ వారు రామాలయం లో దసరా సభల సందర్భంగా తనని నమ్ముకున్న భక్తులందరికి సభా పూర్వకంగా ఇచ్చిన అభయవాక్యము.

ఒక తల్లి తన బిడ్డను ఎంతవరకు రక్షించగలదో కాని, గురుదేవుల అభయానికి అవధులు లేవు. ఒక భక్తుడు శ్రీ బాబుజీ మహరాజ్ తనకు ఇచ్చిన అభయం గురించి ఇలా పాడుకున్నారు.

**ఎందుకు భయం? ఇచ్చాను అభయం!**

ఎందుకు భయం ? ఇచ్చాను అభయం!

అన్నారు బాబు మన కాళీ బాబు!

(మన హృదయ బాబు)

తల్లి, తండ్రి, గురువు, దైవం

సర్వం బాబు మన కాళీ బాబు

(మన హృదయ బాబు)

**WHY FEAR? I AM HERE!**

Why fear?

I am here!

Said this Babu

Sri Kali Babu

Father and Mother

Teacher and God

Everthing Babu

Sri Kali Babu

తల్లిగా, తండ్రిగా, గురువుగా, దైవంగా ఎల్లవేళలా తోడుగా, నీడగా, సర్వకాల, సర్వావస్థల యందు తానే అన్నీ అయి తన బిడ్డలను కాపాడుతూనే ఉన్నరు శ్రీ బాబు.

## EDITORIAL BOARD

Sri.K.S.SaiBaba, IFS(Retd)
Chief Editor &Correspondent

Dr.P.Raghavendra Rao,
Ph.D (IIT-B)
Advisor

Sri.C.Roopkumar, M.Com
Admin,Logistics & PR

Sri.V.S R K V Prasad
Production & Designing

Smt.B.Srilakshmi,
Co-Ordinator

Smt.V.Anasuya, Telugu Teacher
Sri.K.Nagaraju, English Teacher

Student Editors:
P.Mukund(5th class)
Ch.Lahari(6th class)
D.DurgaCharan(7th class)
N.Priyadharshini(8th class)
V.Vedesh(8th class)
P.Dhatri(9th class)
Cover Picture: Pre - primary teachers

## From the Advisor`s desk

Dear Readers,

The third issue of our e-magazine which is in your hands now is a special issue with all contributions of articles from teachers alone, as all students are in summer vacation enjoying at their respective houses with relatives and friends. Probably they are all rejuvenating their skill sets (sharpening, polishing, enhancing) eager to come to school and show their enhanced new skills and talents like a burst of light with lot many stories, poems, jokes, puzzles, paintings, articles on science and history and many more. The artistic and creative talents hidden behind the elegant narration of events and the stories that the children present in beautiful sentences (whatever language may be) in the days coming surely make us wonder at their talents. All of us for that matter are eagerly waiting for the re-opening of the school and surely all of us together strengthen this effort of communication, which I wish and hope, to keep our 'CapBuild' , the e-magazine as distinctive identity of our institution, SHKVPB Trust School.

Best wishes,

Raghavendra.



కాలాన్ని వృథా చేయొద్దు, ఆ తర్వాత జీవితంలో అదే మనల్ని చాలా నష్టపరుస్తుంది.

## WHAT DO YOU FIND INSIDE

1. నీరు
2.In Pursuit of science
> Interesting facts of science
3. అమ్మ ప్రేమ
4.My Journey in our school
5. हिन्दी सीखें
6. మెదడుకు మేత
7.Vedic Maths
8.Art Time
9.The Legends of Literature
10. నాడు--నేడు

## FROM EDITORIAL DESK..

పాఠశాల విద్యార్థులచే రెండు నెలలుగా నడుపబడుతున్న మన ఈ e-magazine ఈ నెల టీచర్స్ స్పెషల్ గా రూపొందించటమైనదని తెలియచేయుచున్నాము. బాబూజీ, మాతాజీ వారి ఆశయాలతో, నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి దిద్దే ప్రయత్నం లో సఫలీకృతం చెందటానికి మార్గం సుగమనం చేస్తూ, విద్యార్థులో సృజనత్మాకతను బయటకు తీస్తూ, విద్యార్థుల భావితరానికి బాటలు వేయాలని, మీ అందరి ఆశీస్సులతో ఈ e-magazine కృషిచేస్తుందని ఆశిస్తున్నాము.

## World Environment Day



World Environment Day (WED) is celebrated annually on 5 June and is the United Nations' principal vehicle for encouraging awareness and action for the protection of the environment. First held in 1973, it has been a platform for raising awareness on environmental issues such as marine pollution, overpopulation, global warming, sustainable development and wildlife crime. World Environment Day is a global platform for public outreach, with participation from over 143 countries annually. Each year, the program has provided a theme and forum for businesses, non government organizations, communities, governments and celebrities to advocate environment.

World Environment Day 2022 is hosted by Sweden. "Only One Earth" is the campaign slogan, with the focus on "Living Sustainably in Harmony with Nature".

# నీరు

మానవ మనుగడకు గాలి ఎంత ముఖ్యమో నీరు కూడా అంతే ముఖ్యం. పెట్రోల్, డీజిల్ వంటి వాటిని మనం ద్రవ రూపంలోనే చూడగలం. ఘనరూపంలో కానీ వాయు రూపంలో కానీ సాధారణంగా చూడం. అట్లాగే చక్క, ప్లాస్టిక్ వంటి వాటిని ఘన రూపంలోనే చూడగలం కానీ ద్రవ రూపంలో చూడలేము. వాయు రూపంలో కూడా చూడలేము. మనం సహజ సిద్ధంగా మూడు రూపాలలోనూ చూడకలిగినది నీరు ఒక్కటి మాత్రమే. నీటిని ద్రవ, ఘన (మంచు), వాయు(ఆవిరి) రూపాలలో చూడగలం. నీరు మానవ జీవితానికి ఎంతో ముఖ్యం. నీరు లేని జీవితం ఊహించటం కష్టం.



నీరు జీవులన్నింటికి అత్యవసర పదార్థం. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయడం ఎన్నో ప్రపంచదేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య. వివిధ పంటల సాగుబడికి నీటి పారుదల సౌకర్యాలు అత్యంత అవసరమైనవి. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము: నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రప్రథమ జీవి పుట్టుక నీటిలోనే జరిగింది. నీరు ఈ భూమండలంపైన 71 శాతానికి పైగా ఆవరించి యున్నది. భూతలం నాల్గింట మూడు వంతులు మహాసముద్రాలు, నదులు, తటాకాలు వంటి ఉపరితల జలాలతో నిండి ఉంది.

ప్రకృతిలో లభ్యమయ్యే నీటిలో అతిశుద్ధమైనది వర్షపు నీరు. ప్రతి మనిషి శరీరంలో నీరు ఉంటుంది. ప్రతి మానవుడు ఆరోగ్య కరమైన జీవితం గడపాలంటే రోజుకు తప్పనిసరిగా 2 ½ లీటర్ల నీరు తీసుకోవాలి. ఎన్నో రకాలుగా మనకు ఉపయోగపడుతున్న ఈ నీటిని మనం స్వచ్ఛంగా ఉంచటం లేదు. విపరీతమైన కాలుష్యం జరుగుతోంది. దానికి కారణం కూడా మనమే. ఫ్యాక్టరీల నుంచి వచ్చే వ్యర్థాల వలన కూడా కలుషితం పెరిగి పోతోంది. నీరు వృధా కాకుండా, కలుషితం కాకుండా కాపాడుకోవలసిన బాధ్యత మానవులందరి మీద ఉంది. వ్యవసాయదారులు సైతం పంటలు త్వరగా పండాలని వివిధ రసాయనాలు వాడటం వల్ల వాటి నుంచి వచ్చే వ్యర్థాలు నీటిలో కలవటం వలన నీరు కలుషితం అవుతున్నది. దానివలన మనము అనేక రోగాల బారిన పడుతున్నాము.

నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం.. తదితరాలన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి. మనసుపెట్టి ఆలోచిస్తే మురుగునీటిని కూడా శుద్ధి చేసి, మళ్లీ వినియోగించుకునే మార్గాలు అనేకం కనిపిస్తాయి. అలాంటి నీటితో పూల మొక్కలు, నీడనిచ్చే చెట్లను పెంచుకోవచ్చు. తద్వారా పచ్చదనాన్ని పెంపొందించుకునే వెసులుబాటు కలుగుతుంది.

నీటిని కాపాడుకుంటే మనలని మనము కాపాడుకున్నట్లే జలమే జగతికి ప్రాణాధారం, జలమే ప్రగతికి మూలాధారం.

వి.అనసూయ(తెలుగు టీచర్)

# Some interesting facts of science

* If you go to outer space and travel at the speed of light, you could come back to Earth to find a few days have already passed.
* When a person drowns, their lungs fill with water, which makes them sink. They float back up because the human body releases gas when it dies – making them lighter than the water.
* A typical smartphone would not detect touches from fingernails, rubber, or certain fabrics because they lack the ions needed for the interaction.
* They say you can't see the wind, only feel it – however, this is actually not true. Wind can cast shadows, they're just not visible to the naked eye and need to be processed via machine.
* Your skin is renewed every 27 days. Most people throughout their lives are changing the skin around 1,000 times.
* Your body loses 2.5 million red blood cells every second. Fortunately, at the same time, it creates more of them.
* In one day, your blood travels 19,312 miles!
* Trees grow from the top, so if you cut your name on a tree, when you (and wood) are still small, your name will remain on the same level as when you get older
* Lotus seeds can ascend after laying in the earth even after about 3000 years long.

# అమ్మ

అమృతం తాగినవాళ్ళు దేవతలు, దేవుళ్ళు అయ్యారు. అదే అమృతమయమైన ప్రేమను పంచి అమ్మ అవుతుంది. అమృతం ఎలా ఉంటుందో మనకు తెలియదు కానీ అమృతం లాంటి అమ్మ ప్రేమ మనందరికీ తెలుసు. అమృతం అయినా అమ్మ ప్రేమ ముందు దిగదుడుపే. సృష్టి యావత్తు తల్లి ప్రేమలో పరవశించిన వారే. బ్రహ్మ సృష్టించిన సృష్టిలో అమ్మను మించిన అపురూపం లేదు. మన పెద్దలు సైతం "మాతృదేవోభవ" అంటూ అమ్మకే అగ్ర తాంబూలం ఇచ్చారు. ఈ సృష్టిలో ఏ ప్రదేశంలోనైనా వేషం, భాష, సంస్కృతీ సాంప్రదాయాలు అన్నీ మారవచ్చు. ఒక్క అమ్మ ప్రేమ మాత్రం ఎప్పటికీ మారదు. అమ్మ ఓ అద్భుతం. ఈ సృష్టి లో అమ్మ ప్రేమను, అమ్మను కోల్పోయిన వారు అతి పేదవారు. మనం ఎలా ఉన్నా అమ్మ కంటికి అందంగా కనిపిస్తాం. అమ్మ ప్రేమను పొందిన వారు అత్యంత కోటీశ్వరులు. మన కోసం ఎన్నో త్యాగాలు చేస్తుంది అమ్మ. అలాంటి మాతృమూర్తి కి మదర్స్ డే రోజున శుభాకాంక్షలు తెలియజేయడం కాదు. అమ్మ ప్రేమకు కృతజ్ఞత చెప్పుకోవడానికి ఒక ప్రత్యేకమైన రోజంటూ ఏదీ లేదు. రోజులో కొంత సమయం అమ్మకు కేటాయించండి. మాతృదేవత కోసం మనం ఏమి చేసినా తక్కువే. అమ్మకి పాదాభివందనాలతో..... అమ్మ ప్రేమను పొందిన మనమందరం ధన్యులం.

# స్నేహం

స్నేహం అనే భావనలో ఆనందించే అనుభవాలెన్నో మరపురాని మధురమైన గుర్తులను ఎన్నో అందించేది స్నేహం. కులమత బేధాలు, చిన్నా పెద్దా తారతమ్యాలు లేనిదే స్నేహం. అల్లరిగా ఆడుకోవటమే కాదు, ఆపదలో ఆదుకోవటమే స్నేహం. మన మనసులో పుట్టి మనం మట్టిలో కలిసే వరకు మనతో ఉండేదే స్నేహం. అమ్మ నాన్న ల కన్నా, అన్నింటి కన్నా మిన్న అయినదే స్నేహం.

సృష్టి లో స్నేహం బెస్ట్
కలిసి ఉంటే స్వీటెస్ట్
విడవకుంటే గ్రేటెస్ట్
మరువకుమా ఈ నా రిక్వెస్ట్

Ch.సునీత

# My journey in our school

I always wanted to be a teacher as I feel that ‘education’ not only serves the purpose of learning but also builds a character. My wish was fulfilled when Sri Babuji Maharaj gave me an opportunity to be a teacher in our Gurukulam. I started my career as a teacher, 6 years back.I was taken as an English and Maths teacher to 8th class students. My tough task was to remember names and faces of 30 students in my class, because that was the first time for me and I hardly remember names and faces. But it was not so difficult as I thought. Now I can remember more than half of the student’s names and faces from whole school strength.

After one year, I was appointed as computer teacher, as earlier computer teacher had left the school and I was the only option. After few months one more computer teacher was appointed and she was teaching both computers and English as I was teaching computers and maths. Initially we found that communication was the biggest problem, so we were planning to improve communication skills but we are not sure where to start.

One day our director called our H.M and me and informed us that they were going to hire an outsourcing person who will help us to develop our school and we both have to work with him to implement the methodologies as suggested by him in our school. I asked my director`s permission to include the other computer teacher also in the team and he accepted. I was a bit confused as I was never into administration part, but I also felt a bit happy as I can take care of more students now.

Initially it was a jigsaw puzzle, most of methods he suggested were practically very far from normal school methods and it was a tough task. But the best part was that I started learning many things.

After a few months of this chaos,

One of our team mates, the other computer teacher, decided to discontinue as an active participant in the team because she felt that she was messed up with many things. The very next month our H.M resigned and I was the only one left to work with the outsourcing person. There were only few days left for Maths day event and I was left to organize the event without any idea where to start and how to organize.

I was thinking ‘what if something goes wrong’, and the answer was ‘there is no one to blame.’ I told myself ‘Let`s try by keeping complete effort with a positive mind and without any expectations and will see what happens.’

To my surprise ‘The Maths day’ was a big success. Every one was happy on that day. By afternoon everyone gathered for lunch and I got feedback from each and every teacher and management that it was a great event. I was seeing a great smile on every one`s face. That was a great day. From that day everyone started believing me. I continued my work with more confidence.

As I realized that few things need to be changed in the system, myself and our director sir had a discussion and stated to implement the changes. It has been a great struggle, but at the end it`s a great success too. Things are on track now. The journey continues…

Srilakshmi (Computer teacher)



The greatest sin is to think that you are weak

# हमें हिन्दी क्यों सिकना है ?

हिन्दी भारत देश की राजभाषा और राष्ट्र भाषा है। चीनी भाषा के बाद विश्व में सर्वाधिक बोली जाने वाली भाषा हिन्दी ही है। इसलिए यह विश्व की भाषा भी है। त्रिभाषा सूत्र के अनुसार छठी कक्षा से हिन्दी भाषा का शिक्षण आरंभ होता है। राष्ट्र भाषा हिन्दी का ज्ञान प्राप्त करना हर भारतीय का कर्तव्य है। हिन्दी आप के लिए नयी है, घर सरल और सुंदर भाषा है।

भारतीय स्वतंत्रता संग्राम में देश को एकता के सूत्र में बाँधने के लिए एक भाषा की आवश्यकता हुई। यह काम हिन्दी से ही साध्य हो सका।

आज हमें एक से अधिक भाषाएँ सीखना जरूरी है। जिनमें हिन्दी का स्थान महत्वपूर्ण है।

आज भारत के अलावा बंग्लादेश, नेपाल, म्यांमार, भुटान, फिजी, गुयाना, सूरीनाम, त्रिनिडाड एवं दुबेगो, दक्षिण अफ्रिका, बहरीन, कुवैत, ओमान, कन्तर, सौदी अरब गणराज्य, श्रीलंका, अमेरिका, इंग्लैंड, जर्मनी, जापान, मॉरिशस, ऑस्ट्रेलिया आदि देशों में हिन्दी की माँग बढ़ती जा रही है। अत: हमें भी हिन्दी सीखना जरुरी है।

Sridhar (Hindi teacher)

# कर्तृत्व

कलम कह रही थी. “संसार की सारी किताबें मेरे द्वारा ही लिखी गयी हैं। मैं न होऊ तो साहित्य का भंडार सदा खाली ही पड़ा रहे और वाग्देवी के चरणों में पूजा के फूल कभी चढ ही न सकें ।”

स्याही ने कहा - "तुम मेरे बिना क्या लिख सकती हो ? किसी पुस्तक को खोलकर देखो : प्रत्येक पन्ने की प्रत्येक पंक्ति मेरे ही जीवन- रस से सिक्त मिलेगी"

हाथ ने उन दोनों की बात की प्रतिवाद करते कहा - "यह सब सरासर मिथ्या है। इन पुस्तकों को लिखने वाला तो मैं हूँ : तुम सारी मैं दोनों कलम और स्याही तो मेरे कार्य में साधन मात्र बनी हों,

मस्तिष्क ने उन दोनों की बातें सुनी और एक गोपनीय गंभीरता के साथ खिलखिलाकर हँस पड़ा|

Sundari ( Hindi teacher}

# మెదడుకు మేత

**క్రింది రచన ఆధారంగా పట్టిక లో పదాలు గుర్తుపట్టండి**

**ప్రతి విద్యార్థిని మంచి ఆలోచనలతో ఎందరో మహనీయుల గురించి వివరిస్తూ చిరునవ్వుతో విద్యా బోధన చేస్తూ మంచి శిక్షణను ఇస్తూ వారి సంకల్పం వైపు అడుగులు వేయిస్తూ పొరపాటును వివరిస్తూ వారిలోని మేధావిని బయటకు తీస్తూ కలం తో అద్భుతాలు చేయిస్తూ ప్రతి ప్రయత్నాన్ని అభినందిస్తూ ప్రతి అవకాశా న్ని ఎలా అందుకోవాలో గమనం చూపిస్తూ ఎల్లప్పుడూ  సత్యమే పలికే విధంగా తయారు చేస్తూ దినచర్య పాటించడం అలవాటు చేస్తూ అన్ని విషయాలలో వారికి సహకారం అందిస్తూ మంచిగా మనిషిగా బ్రతకడం నేర్పుతూ అవధులు లేని ఆత్మ విశ్వాసాన్ని అందిస్తూ ప్రపంచానికి వారిని విజేతగా పరిచయం చేసి వజ్రంలా తీర్చిదిద్దే వారే మీ ఉపాధ్యాయులు.**

**V. సునీత**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| మ | హ | నీ | యు | డు | పొ | చి | రు | న | వ్వు |
| న | ప్ర | య | త్నం | న | ర | డ | ది | లు | న |
| బ్ర | త | క | డం | పా | పా | క | చిం | రి | ల |
| సం | క | ల్పం | కా | శా | టు | ఆ | లో | చ | న |
| వి | గ | ది | న | చ | ర్య | అ | స | ముం | చె |
| జే | స | అ | వ | కా | శా | లు | హ | అ | గ |
| త | త్య | వి | కో | వ | జ్రం | చ | కా | టా | మ |
| శి | ము | య | నా | య | కు | డు | రం | ష | నం |
| క్ష | అ | వ | ధు | లు | పో | చ | క | లం | చ |
| ణ | అ | ద్భు | తా | లు | ని | మే | ధా | వి | అ |

# Vedic Maths

I. Multiplication

a) 2 3
X 2 7
------------------
2 x 3 → 6    7 x 3 → 21
621

b) 4 2
4 8
------------------
4 x 5 → 20    2 x 8 → 16
2016

c) 5 7
5 3
------------------
5 x 6 → 30    7 x 3 → 21
3021

It is possible when ten`s digit is same and sum of digits in one`s place is equal to 10.

Fill the boxes by using above trick

| x | 12 | 33 | 94 | 85 |
|---|---|---|---|---|
| 18 | | | | |
| 37 | | | | |
| 96 | | | | |
| 85 | | | | |

II.Finding squares of some numbers

1.$(16)^2$ = 16x16

= $(16-6)x(16+6)+6^2$

= $10 \times 22 + 6^2$

= 220+36 = 256.

2.$(48)^2$ = 48x 48

= $(48-8) \times (48+8) + 8^2$

= $40 \times 56 + 8^2$

= 2240 + 64 = 2304.

Sirisha (Maths teacher)

# ART TIME



Srilakshmi




Pre-Primary teachers



Pre-Primary teachers




Shabana




SriLatha



Pre-Primary teachers



Pre-Primary teachers



Durga

# The Legends of Literature



William Shakespeare



Rabindranath Tagore

William Shakespeare was an English poet and playwright, widely regarded as the greatest writer in English language and world's pre eminent dramatist. He is often called England's national poet and the "Bard of Avon". He was born on 23th April 1564 and died on 23rd April 1616. That is why English language day is observed annually on April 23.It marks both the birthday and the date of death of the famed writer William Shakespeare.

He is recognized because of his immense variety of his works. Genius and art worked together in union, and we get objects of wonder which his plays continue to be. He wrote 37 plays, but all created different impressions of beauty, art and wisdom.

Shakespeare has been credited by the Oxford English Dictionary by introducing almost 3000 words to English language that were used by him. The longest word that Shakespeare used was "honorificabilitudinitatibus" which was used in the play, 'Love's Labour's Lost' and means " invincible glorious honorableness. "

Between 1585 and 1592, there is no record of what Shakespeare was doing. Historians consider these “ the lost years” of his life, as no one knows where he was. In the popular play Romeo and Juliet, the word “love” appears 150 times.

When Shakespeare died in 1616 the words ‘curse be he that moves my bones’ were inscribed on his grave to prevent grave robbers.

Rabindranath Tagore(1861-1941) was the youngest son of Debendranath Tagore, a leader of the Brahmasamaj, which was a new religious sect in 19th century in Bengal. Tagore started an experimental school ‘ Shanthiniketan’ where he tried his Upanishadic ideals of education. Tagore was knighted by the ruling British Government in 1915, but with in a few years he resigned the honor as a protest against Jallianwala Bagh incident in 1919.

Tagore went to England for higher education but there also, he did not like the system of education there. Tagore has 2230 songs in his collection, which he composed and they are known as “Rabindra Sangeet”. Till today, the Bengalies sing his composed songs with pride.

He is the only person whose songs are used as the national anthem by not one, but three nations. From India's 'Jan Gan Man' to Bangladesh's 'Amar Sona Bangla', Sri Lanka's national anthem is also based on Tagore's poems.

He traveled to over 30 countries in five continents in a little over five decades in the late 19th century and the early 20th century.

Mahatma Gandhi and Tagore shared a special bond despite their differences and not many people knew it was 'Gurudev' who conferred the title 'Mahatma' on the Father of Nation.

In 1913, he became the first Indian and the first non-European to be awarded the coveted Nobel Prize for Literature after the publication of his acclaimed collection of poems, Geetanjali.

Nagaraju (English teacher)

# నాడు--నేడు

* నాడు కలసి ఉంటే కలదు సుఖం

నేడు కలసి ఉంటే కలదు దుఃఖం

* నాడు తృప్తికి, త్యాగానికి బానిసలం

నేడు బి. పి., షుగర్ లకు వారసులం

* నాటితరం అరవైలో ఇరవై

నేటి తరం ఇరవై లో అరవై

* నాడు అనురాగాలకు, ఆప్యాయతలకు వారసులం

నేడు టి. వి. లకు, సెల్ ఫోన్ లకు కట్టుబానిసలం

* నాడు లేమి లోనే కలదు తృప్తి

నేడు కోట్లు ఉన్నా లేదు సంతృప్తి

* నాడు ఆరుబయటే నిద్ర

నేడు ఏ. సి. లున్నా లేమినిద్ర

* నాడు కళలకు భారతావని పుట్టినిల్లు

నేడు అవినీతికి, నల్లధనానికి మెట్టినిల్లు.

* నాడు సంపాదన జీవన భృతి కోసం

నేడు సంపాదన తృప్తి లేని జీవనం కోసం

* నాడు మానవ బంధాలన్నీ భోగభాగ్యాలు

నేడు మన బంధాలన్నీ ఆర్థిక సంబంధాలు

* నాటి మనిషి ఆస్వాదించాడు నవరసాలు,

నేటి మనిషి ఆస్వాదిస్తున్నాడు సారం లేని రసాలని.

* నాడు ఇల్లు వాకిళ్ళు అమ్మా నాన్నలతో ఆనంద నిలయాలు

నేడు వృద్ధాశ్రమాలే ఆ జీవచ్ఛవాలకు నిలయాలు

* నాడు బలానికి శక్తికి నెలవైన పప్పు చక్కలు, సున్నుండలు.

నేడు రోగాలకు నెలవైన పిజ్జా, భర్గర్, కూల్ డ్రింక్స్.

D.దుర్గ(Primary teacher)

Answers

Page : 14

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| మ | హా | నీ | యు | డు | పొ | చి | రు | న | వ్వు |
| న | ప్ర | య | త్నం | న | ర | డ | ది | లు | న |
| బ్ర | త | క | డం | పా | పా | క | చిం | రి | ల |
| సం | క | ల్పం | కా | శా | టు | ఆ | లో | చ | న |
| వి | గ | ది | న | చ | ర్య | అ | స | ముం | చె |
| జే | స | అ | వ | కా | శా | లు | హ | అ | గ |
| త | త్య | వి | కో | వ | బ్రం | చ | కా | టా | మ |
| శి | ము | య | నా | య | కు | డు | రం | ష | నం |
| క్ష | అ | వ | ధు | లు | పో | చ | క | లం | చ |
| ణ | అ | ద్భు | తా | లు | ని | మే | ధా | వి | అ |

Page : 15

| x | 12 | 33 | 94 | 85 |
|---|---|---|---|---|
| 18 | 216 | | | |
| 37 | | 1221 | | |
| 96 | | | 9024 | |
| 85 | | | | 7225 |

మందలో ఒకరిలా ఉండకు.. వందలో ఒకరిలా ఉండేందుకు ప్రయత్నించు.



## భర్తృహరి సుభాషితాలు

ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాససంత్రస్తులై
యారంభించి పరిత్యజించుదురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్ననిహన్య మానులగుచు ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు  సుమీ ప్రజ్ఞానిధలల్ గావునన్

**భావం :**

**ఏదైనా పని మొదలు పెట్టినపుడు ఎన్ని అడ్డంకులు ఎదురయినా భయపడక చివరివరకు లక్ష్యం కోసం శ్రమించడమే కార్య సాధకుడి లక్షణం. అలాంటివారు ఉత్తములు. ఎప్పుడో ఎదురయ్యే అడ్డంకులను తలచుకుని ఏ పనీ చేపట్టనివారు అధములు. ఏదో చెయ్యాలన్న తపనతో మొదలు పెట్టినప్పటికీ మధ్యలో ఆటంకాలు ఎదురవగానే వదిలేసేవారు మధ్యములు. మనము ఎప్పుడు కార్యసాధకుల వలనే ఉండాలి అనేది నీతి.**

## Teacher`s Campaigning






Calligraphy training to teachers




Computer training to teachers




SHKVPB TRUST School, Sri Kali Gardens, Nambur –522508
E-mail : shkvpbrschool@gmail.com, Phone.Nos :9618702636,9502342424